## 10 హెచ్‌పీ మోటర్లు పెట్టేటోళ్లు మాకొద్దు..



డోర్నకల్: కాంగ్రెసోళ్లు రైతుల కడుపు కొట్టాలని చూస్తున్నారు. మూడు గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్లంటూ ఏవేవో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నరు. రైతుల కష్టాలు కాంగ్రెస్ పార్టీకి ఏమి తెలుసు. రేవంత్‌రెడ్డికి వ్యవసాయం అంటే తెలుసా? మోటరు గురించి తెలుసా? రైతుల బాధలు తెలిసిన వారికి మాత్రమే రైతుల కష్టాలు అర్థమవుతాయి. కాంగ్రెసోళ్లు రైతులను ఆగం చేసే కుట్ర చేస్తున్నరు. సీఎం కేసీఆర్ సార్ దయతో 24 గంటల కరెంట్ వల్ల ఎప్పుడు వీలు కుదిరితే అప్పుడు వెళ్లి మోటరు ఆన్ చేసి పంటలకు తడి పెట్టుకుంటున్నాం. రైతులందరూ ఆలోచన చేసి, రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వానికి అండగా ఉండాలి. మరోసారి కేసీఆర్ సర్కారు రావాలి. కేసీఆర్ ప్రభుత్వానికికే మా మద్దతు. *–బాదరబోయిన నాగన్న, రైతు, చిల్కోడు*

## రైతులు బాగుండాలంటే ధరణి కొనసాగించాల్సిందే



చిన్నగూడూరు: రైతులు సంతోషంగా ఉండాలంటే ధరణి తప్పకుండా ఉండాల్సిందే.. ధరణితోనే ఆస్తులకు గ్యారెంటీ ఏర్పడి రైతుల జీవితాల్లో వెలుగు నిండాయి. కేసీఆర్ సార్ ధరణిని తెచ్చి యాజమాన్య హక్కులు కల్పించడంతో భూములకు తెలంగాణలో డిమాండ్ పెరిగింది. కాంగ్రెసోళ్లు వస్తే ధరణి తీసేస్తామంటున్నరు. అప్పుడు దళారులు చెలరేగిపోతరు. ఎవరి భూమి మీద ఎవరు పెత్తనం చేస్తరో తెలియదు. పాతరోజులు మళ్లీ వస్తయి. పల్లెల్లో తగాదాలు పెరిగిపోతయి. గతంలో లంచాలు ఇచ్చి పట్వారీల చుట్టూ నెలల తరబడి తిరితే గానీ పట్టాలు వచ్చేవి. సీఎం కేసీఆర్ ఇప్పుడు గంటల్లో రిజిస్ట్రేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించిండు. ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి డోకాలేదు. ధరణి ఉంటే ఎలాంటి ఆపద ఉండదు. *–బాదావత్ సురేశ్, రైతు, మేఘ్యాతండా*



# ప్రజల ఆశీర్వాదమే నా బలం



తండా ధర్మారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్

- *40 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజలతోనే నా జీవితం*
- *రాజకీయ టూరిస్టులకు ఓట్లెందుకు వేయాలి..?*
- *మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..*
- *బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్*

మరిపెడ, నవంబర్ 28: నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే నా బలం.. వారే బలగం.. 40 ఏండ్లుగా ప్రజలతోనే నా జీవితం.. డోర్నకల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా' అని బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తండా ధర్మారం, బాల్ని ధర్మారం, ఉల్లేపల్లి, ఎర్జర్ల గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలో వచ్చే రాజకీయ టూరిస్టులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఎన్నికల అనంతరం మొఖం చాటేస్తారని, అలాటి వారికి ఓటేందుకు వేయాలని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండా, పల్లె, పట్టణంలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని, ఇతర పార్టీల నాయకులేవరూ కనీసం తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. ఒంటిబాట మాత్రమే కలిగిన గిరిజన తండాలకు నేడు తారు రోడ్డు సౌకర్యం కల్పించి, మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానన్నారు. మరిపెడ పట్టణాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చానని, రూ.36 కోట్లతో వందపడకల దవాఖాన మంజూరు చేయించినట్లు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య సేవే పరమావధిగా పని చేసే తనకు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కానుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, చిర్రబోయిన ప్రభాకర్, దార ఆనంద్, లక్‌పతి, పార్టీ మండల నాయకుడు మల్లం జగన్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారంలో పాల్గొని నినాదాలు చేస్తున్న ఎంపీ కవిత, నాయకులు

# అభివృద్ధికి పట్టం కట్టండి : ఎంపీ కవిత

### కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

దంతాలపల్లి, నవంబర్ 28: డోర్నకల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అన్ని వర్గాలకు అండగా నిలిచేలా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టిందని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరా రు. అనంతరం ఎస్సీ కాలనీకి చెందిన 30మంది యువకులు బీఆర్‌ఎస్ లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పద్మశాలి సంఘం నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిశోర్‌కుమార్, సర్పంచ్ సుష్మాగౌడ్, మహిళా అధ్యక్షురాలు గిర్వాణి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఏసోమేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షుడు సురేశ్, కిషన్‌నాయక్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, అర్జున్, వెంకన్న, సతీశ్, శ్రావణ్, నాగన్న పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నవీన్‌రావు

## 'రెడ్యా'తోనే డోర్నకల్ సమగ్రాభివృద్ధి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు

మరిపెడ, నవంబర్ 28: డోర్నకల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. రెడ్యానాయక్ చొరవతో మున్సిపల్ కేంద్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రూ.3కోట్లతో వెజ్ మార్కెట్, రూ.3కోట్లతో షటిల్, బ్యాడ్మింటన్ క్రీడా వేదిక ఏర్పాటు చేశారన్నారు. మున్సిపల్ కేంద్రం అభివృద్ధికి రూ.100కోట్లతో సుస్థిరమైన పనుల నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, రజాబ్ అలీ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కురవి, నవంబర్ 28: బీఆర్‌ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, కారు గుర్తుకు ఓటు వేయాలని కురవి ఉపసర్పంచ్ సంగెం భరత్ అన్నారు. మండల కేంద్రంలో ప్రతి ఇంటికీ వెళ్లి నమూనా ఈవీఎంలతో అవగాహన కల్పించారు. మరింత అభివృద్ధి కోసం రెడ్యానాయక్‌ను గెలిపించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కురవి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే

నర్సింహులపేట, నవంబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే కటిక చీకట్లేనని, బీఆర్‌ఎస్‌కు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాలు, తండాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేశారు. పడమటిగూడెంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. 24గంటల కరెంట్ కావాలా..? మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ కావాలా? ఆలోచించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్. నాయకులు టేకుల యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, కాల్సాని దామోదర్‌రెడ్డి, శంకర్‌గౌడ్, రవి, హోలీ, లింగ్యా, ప్రేమ్‌దాస్, శంకర్, వెంకట్‌రెడ్డి, సత్తిరెడ్డి, రజితారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్, విష్ణురెడ్డి పాల్గొన్నారు.



పెద్దనాగారం స్టేజీలో నమూనా ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# కేసీఆర్‌తోనే గడప గడపకూ సంక్షేమ పథకాలు



ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

డోర్నకల్, నవంబర్ 28: సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాలూమియా అన్నారు. మంగళవారం తోడేళ్లగూడెం గ్రామంలో ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అజ్మీరా వీరన్న, చెన్నబోయిన వెంకటేశ్వర్లు, సీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### *అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి*

రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని డోర్నకల్‌లోని ఒకటో వార్డు కౌన్సిలర్ కొండేటి హేమా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వార్డులోని అంబేద్కర్ నగర్‌లో ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అక్కల శంకర్, శ్రీను, వినయ్ కుమార్, బీ శ్రీను, దుప్పటి శ్రీను, రాజు, జయంద్ర, నాగేశ్వరరావు, నాగేశ్, ప్రవీణ్, సునీల్, ఖాజా పాల్గొన్నారు.



తోడేళ్లగూడెంలో పత్రాలు పంచుతున్న లాలూమియా

## చిన్నగూడూరులో విస్తృత ప్రచారం

చిన్నగూడూరు: మండల కేంద్రంతోపాటు, గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. చిన్నగూడూరులో బైక్‌ర్యాలీ నిర్వహించి, రెడ్యా గెలుపు కోసం ప్రచారం చేశారు. ఉగ్గంపల్లి, జయ్యారం, మన్నెగూడెం, ఉగ్గంపల్లి, పగిడిపల్లి, విస్సంపల్లి గ్రామాల్లో యువకులు ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, సీనియర్ నాయకులు వల్లూరి వెంకటరెడ్డి, మూల మురళీధర్‌రెడ్డి, బంటు ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి దారాసింగ్, నాయకులు చెన్నయ్య, శ్రీరాములు, మురళి, సురేశ్, రాము పాల్గొన్నారు.



డమ్మీ ఈవీఎంతో అవగాహన కల్పిస్తున్న నాయకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దంతాలపల్లి, నవంబర్ 28: మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏఈవో సందీప్, పీఏసీఎస్ సీఈవో తండ వెంకన్న ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, రైతులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం

డోర్నకల్, నవంబర్ 28: మండలంలోని తోడేళ్లగూడెం గ్రామానికి చెందిన ఎస్‌కే సిరాజ్ బెల్టు షాపుపై మంగళవారం పోలీసులు దాడి చేసి, మద్యం బాటిళ్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఝాన్సీ తెలిపారు. మద్యం బాటిళ్ల విలువ రూ.4,468 ఉంటుందన్నారు.